విధిలిఖితం

'వీ'కు ఒకసలక్షణమైన పిల్లను భార్యగా చేసుకోవాలని కోరిక కలిగింది. కాని ఇంతవరకు అతని కోరిక నెరవేరలేదు. కారణం- అతనికి నచ్చిన పిల్ల దొరకలా. ఒకప్పుడతడు 'సింగ్‌హా'కు ప్రయాణమయి వెళుతూ, సంగ్‌చంగ్ పురదక్షిణద్వారానికి అవతలున్న సత్రంలో ఆగాడు. సాంఘికంగా అతనితో సమానమయినటువంటి పాన్‌కుటుంబంలో ఒక మ్మాయి ఉందనీ, ఆ సంబంధాన్ని గూర్చి మాట్లాడటానికి తన్ను లంగ్‌షింగ్ దేవాలయంలో ఉదయంపూట కలుసుకోవలసిందని 'వీ'తో ఓ పెళ్ళిళ్ళ పేరయ్య చెప్పాడు. భాగ్యవంతురాలు, అందమైన యువతి తనకు భార్య కాబోతోందనే సంతోషంలో అతనికి ఆ రాత్రి

మొ. యు. ఛౌ.

నిద్రపట్టక వేకువనే లేచాడు. లేచి స్నానాదికాలు పూర్తి చేసుకుని చక్కగా అలంకరించుకుని నిర్ణీత సమయానికి బయలుదేరాడు. ఇంకా సరిగా తెల్లవారలేదు. నీలాకాశంలో చంద్రుడు ప్రకాశిస్తూనే వున్నాడు. 'వీ' అక్కడికి చేరేటప్పటికి, చంద్రకాంతిలో ఏదో పుస్తకం చదువుతూ దేవాలయం మెట్లపై కూర్చున్న ఒక వృద్ధుని చూచాడు. అతని ప్రక్కనే నేల మీద ఓ చిన్న సంచి వుంది.

ఈ సమయం కాని సమయంలో ఆ వృద్ధుడు ఏం చదువుతున్నాడో తెలుసుకోవాలని కోరిక కల్గింది 'వీ'కు. ఆ వృద్ధుడి భుజాలమీద నుంచి తొంగిచూచాడు. కాని అదేమిటో అతనికి అర్థమవలేదు. పురాతనమైనటువంటి, ప్రాచీనమైనటువంటివి అన్ని భాషలూ— ఆఖరుకు సంస్కృతం కూడా అభ్యసించాడు 'వీ'. మరి ఈ వ్రాత ఏమిటో అతనికేమాత్రం బోధపడలేదు.

"నువ్వు చదివేపుస్తకం ఏమిటో అడగవచ్చునా తాతా? నాకు ఈ ప్రపంచంలో వున్న భాషలు, లిపులన్నీ తెలుసుననుకుంటున్నాను. మరినువ్వు చదివే లిపిలాంటిది నే నెప్పుడూ చూడలేదు."

"అవును, నువు చూచివుండవు. నీకు తెలిసే ఏభాషలోను ఇది వ్రాయబడలేదు." అని చిరునవ్వు నవ్వుతో ఆ వృద్ధుడు సమాధానమిచ్చాడు.

"అయితే మరేమిటి?"

"నువ్వు మానవమాత్రుడివి. నీకేం తెలుసు నాయనా? ఇది దేవలోకపు గ్రంథం."

"అయితే నువ్వు దేవతవన్న మాట! ఏం చేస్తున్నావిక్కడ?"

"ఏం, ఎందుకుండకూడదిక్కడ నేను? నువ్వు చాలా పెందరాళే వచ్చావు. రాత్రికి ప్రాతఃకాలానికి

స్కూలుఫైనల్ చదువుతూ ప్యాసయ్యాడు. అతడికీ అదే సమస్య.

అయితేనేం ధర్మారావుకి ఆర్థిక స్తోమత వుంది. పై చదువు చదవాలని వున్నా వాసుని విడిచి పోలేక పోయాడు. ఏమిటో ఆ అనుబంధం వాళ్లిద్దరికీ! వుద్యోగాన్వేషణలో కాలాన్ని వ్యర్థంచేయటం ధర్మారావు కిష్టంలేకపోయింది. తండ్రి సలహాపై ఓ ఫేన్సీస్టోర్సు ఆ పల్లెలో పెట్టాడు తన స్వంతమదుపుతో. అందులో వాసుని తనకి అదనుగా తీసుకుని నెలకి యాభైరూపాయలిస్తుండేవాడు. పట్నంనుండి కొత్త వస్తువులు తెచ్చి అమ్ముతుండేవాళ్లు. రాను రాను ఆ కొట్టు పెద్దస్టోరుగా మారింది. ఇప్పుడు వాసుకూడా అందులో కొంతభాగస్థుడే... అటు తండ్రి వ్యవసాయం, యిటు వ్యాపారం చూసుకుంటూ కాలం గడుపుతున్నాడు.

అప్పుడప్పుడా యిరువురు స్నేహితులు ఆలోచిస్తుంటారు తాము చదివి సాధించిందేవిటీ అని. దానికి జవాబు యేం రాదు...ఒక్కటే పరోక్షంగా అగుపిస్తున్న జవాబు- ప్రపంచజ్ఞానం సంపాదించారని. అంతే!

(అయిపోయింది)

మధ్యకాలంలో నువు చూస్తుండగా సంచరించే బాటసారుల్లో సగంమంది మానవులూ సగం దేవతలూను. అయినా నువ్వు ఎవరు ఎవరో తెలుసుకోలేవు. నేను మానవకార్యాలకు సంబంధించిన విషయాలు చూడవలసిన వ్యక్తిని. నాకు సంబంధించిన మనుషుల్ని వారి చిరునామాలను పరీక్షిస్తూ రాత్రల్లా సంచారం చేస్తుండాలి."

"ఏం విషయాలు?" అని అడగాడు 'వీ'.

"వివాహ విషయాలు."

ఈమాట వినగానే 'వీ'కు అమితమైన సరదా కలిగింది.

"అయితే నువ్వే నన్నమాట - క్షమించండి, నేను సంప్రదించదలచుకొన్న వ్యక్తి మీరే. అయిన కుటుంబంలో అమ్మాయిని వివాహం చేసుకుందాం అనుకొన్న నా కోరిక ఇంతవరకు నెరవేరలేదు. యథార్థానికి నేనిక్కడి కిపుడు అందం, సంస్కారం అన్నిటికంటె మించినగుణం కలపాన్ కుటుంబీకుల అమ్మాయిని వివాహం చేసుకునే విషయమై వచ్చాను. చెప్పండి, నాకు జయం కల్గుతుందా." అని అడిగాడు.

"నీ పేరు, చిరునామా ఏమిటి?" అని వృద్ధుడడిగాడు.

'వీ' చెప్పాడు. తన చేతిలోని గ్రంథం పేజీలు అటూ ఇటూ తిరగవేసిం తర్వాత తలపైకెత్తి వృద్ధుడిలా అన్నాడు:

"లేదనే నా భయం నాయనా! చూడు, ఈ వివాహాలన్నీ దేవలోకంలోనే నిర్ణయం చేయబడతాయి. అవన్నీ ఈ పుస్తకంలో వ్రాయబడినవి. నీ కాబోయే భార్యనుగురించి చూచాను. ఆమె కిపుడు మూడేళ్లు వయస్సు. ఆమెకు పదిహేడో సంవత్సరం రాగానే వివాహం చేసుకుంటావు. ఇది దైవ నిర్ణయం. విచారించకు."

"ఏమిటి, విచారించొద్దూ! ఇంకా పధ్నాలుగేళ్లు నేను బ్రహ్మచారిగానే వుండాలనా మీవుద్దేశం?

"పరిస్థితి అటువంటిది"

"అయితే నేను పాన్ కుటుంబంలోని అమ్మాయిని వివాహం చేసుకోవటం సంభవించదన్నమాట?"

"అవును"

'వీ'కు ఈ వృద్ధుడి వాక్యాలు నమ్మాలో లేదో కూడా తెలవటంలా. అయినా "ఆ సంచిలో ఏమున్నాయి?" అనిఅడిగాడు.

"పట్టుదారాలు, ఎర్రవి." అంటూ ఆ వృద్ధుడు చిరునవ్వు నవ్వాడు. "చూస్తున్నావుగా, ఇది నా ఉద్యోగం. ఈ పుస్తకంలో లిఖించబడిన అనేక జంటల్ని పరిశీలిస్తాను. భార్యాభర్తలుగా ఉద్దేశింపబడిన చిన్నది, చిన్నవాడు జన్మించగానే వారిపాదాలు, రాత్రిపూట వెళ్ళి, దగ్గరకు చేర్చి ముడివేస్తాను. ఒకసారి ముడివేశాను అంటే చాలా జాగ్రత్తగా వేస్తాను. అంతే ఇక యీప్రపంచంలో వారినెవరూ విడదీయలేరు. వారిలో - ఒకరు పేదవారై పుట్టవచ్చును, ఒకరు శ్రీమంతులై పుట్టవచ్చును, లేదా వేలకొలది మైళ్ళ దూరంలో జన్మించి వుండవచ్చు. ఆసంబంధించిన రెండు కుటుంబాలకు పరస్పరం బద్ధవైరం ఉండొచ్చు— కానీ చివరకు వారు భార్యభర్తలై తీరవలసిందే. దానికి వారు చేయగల్గిందేమీ లేదు."

"అయితే, నాకు కూడా ముడి వేశారనుకుంటాను."

"అవును, వేశాను."

"మరి నాకు భార్యగా లిఖించబడిన ఆ మూడేళ్ళ బాలిక ఎక్కడుంది?"

"ఆ, అమ్మాయి మార్కెట్ లో కూరగాయలమ్మే స్త్రీ వద్ద పెరుగుతోంది. వాళ్లు ఇక్కడికి ఎంతో దూరంలో లేరు. ఆ స్త్రీ రోజూ వుదయం మార్కెటుకు వస్తుంది. నీకు కుతూహలంగా వుంటే నాతో రా. ఆ అమ్మాయిని చూపెడ్తాను."

అప్పుడే అరుణోదయ మవుతోంది. కాని 'వీ'తో సమావేశమవుతానన్న పెళ్ళిళ్ళ పేరయ్య ఇంతవరకు రాలేదు. "చూడు నాయనా. అతనికోసం చూచి లాభం లేదు" అన్నాడు వృద్ధుడు.

అట్లానే వారిద్దరు కొద్దినేపు సంభాషించుకొన్నారు. 'వీ'కు ఆ వృద్ధుడితో మాట్లాడటం చాలా ఆహ్లాదకరంగా వుంది. వృద్ధుడు చెప్పాడు. తన వుద్యోగం అంటే అతనికి బ్రహ్మాండమైన ప్రేమట. "ఈపట్టుదారం ముక్క ఎంత పని చేస్తుందో చాలా విచిత్రంగా వుంటుంది. వాళ్లవాళ్ళ గృహాల్లో అమ్మాయి అబ్బాయి పెరుగుతారు. ఒకళ్లున్నట్టు ఒకళ్లకు తెలవనే తెలవదు. కాని సమయం రాగానే కలుసుకుంటారు. అంతే, తలక్రిందులుగా ప్రేమలో పడి మునకలేస్తారు.

అపుడు వాళ్లు తెలుసుకొనేదల్లా దానికి వాళ్లేం చెయ్యలేరని. ఇంతలో మళ్లీ వాళ్ళకు, ఎవరన్నా ఓ అమ్మాయిగాని అబ్బాయిగాని, మధ్యలో అడ్డుతగిల్తే ఆ ముడిలోంచి ఒక గంతేస్తారు. పెద్ద చిక్కులో ఇరుక్కుని ఆఖరుకు ఆత్మహత్యకు పాల్పడతారు. ఇల్లాంటివి తరచు జరుగుతూండటం చూస్తూనే వున్నాను" అన్నాడు వృద్ధుడు.

కొద్దిదూరంలోనే వున్న మార్కెట్లోకి అపుడే జనం నిండుకుంటున్నారు.

"రా, నాతో రా" అని ఆ వృద్ధుడు తలతో సైగచేసి నంచి పుచ్చుకుని లేచాడు. మార్కెట్లోకి రాగానే, కూరగాయల మ్ముతో చంకను ఒక పిల్లనేసుకుని చింపిరిజుట్టుతో దుకాణంలో కూచున్నవయస్సు మళ్లిన ఓస్త్రీని చూపెట్టాడు వీకి వృద్ధుడు. ఆస్త్రీ కళ్లు పొరలు క్రమ్మి వున్నాయి. సరిగ్గా చూపు కనబడటంలేదు.

"అదుగో అక్కడుంది, ఆపిల్లే నీకాబోయే భార్య." వీ ఏదో గొణిగాడు. "ఏమిటి మీవుద్దేశం? నాతో పరిహాసాలాడుతున్నారా?" వృద్ధుని వేపు తిరుగుతూ ఆగ్రహంగా అన్నాడు వీ.

"లేదు. నీకు నేను నామాట హామీ ఇస్తున్నాను. ఆపిల్ల అదృష్ట జాతకురాలు. శుభసమయంలో జన్మించింది. నిన్ను తప్పక పెళ్లాడుతుంది. సుఖజీవనం చేస్తారు. తర్వాత జనించిన కుమారుడు కారణంగా ఆమె సమాజంలో ఉన్నత స్థాయిని అందుకుంటుంది."

బక్క చిక్కిన నిర్భాగ్యురాలు, అనాథబాలికవంక చూడగానే 'వీ' ధైర్యం అపహృతమైంది. ఆ వృద్ధుని మాటల్ని ఖండించి వాదన చేద్దామనుకున్నాడు వీ. కాని అతను తిరిగి చూచేటప్పటికి ఆ వృద్ధుడు అంతర్ధానమయ్యాడు.

'వీ'ని రాశాపూరితహృదయుడై ఒంటరిగా ఇంటికి చేరుకున్నాడు. తనను కలుస్తానన్నమనిషి రాలేదు. వృద్ధుడిమాటలు ఒకవేపున బాధిస్తున్నాయి. అనుకున్నాడతను "నాకేమిటి, విద్యాధికుణ్ని. మంచి కుటుంబంలో అమ్మాయిని వివాహం చేసుకొంటాను" అతనికి ఆ అనాథ బాలికను వివాహం చేసుకునే తలంపు అసహ్యంగానూ, అతిపరిహాసాస్పదంగాను కనబడింది. దీన్ని గురించి అతడు ఆ రాత్రి నిద్రపట్టనంత ఇదిగా కలవరం చెందాడు.

మర్నాడుదయం అతడు సేవకుడితో మార్కెటుకు వెళ్లాడు. బాకుతోగనక ఆ బాలికను చంపితే పెద్ద బహుమానం ఇస్తానని వాగ్దానం చేశాడు నౌకరుకు. దుకాణంలో బాలికను పట్టుకుని కూచున్న స్త్రీని చూచారు వాళ్లిద్దరు. తగిన సమయం ఆసన్నమవగానే నౌకరు తటాలున బాకులాగి ఆ పిల్లను పొడిచి పారిపోయాడు. పిల్ల రోదించింది. స్త్రీ "హత్య, హత్య" అని అరిచింది. మార్కెటంతా గందరగోళంగా వుంది. జనం ప్రోగయ్యారు. ఈ హడావుడిలో 'వీ' అతని నౌకరూ పలాయనం చిత్తగించారు.

"చంపేశావా?" అనడిగాడు వీ.

"లేదండి, గురిచూసి కొట్టేసమయానికి ఆపిల్ల అనుకోకుండా ప్రక్కకు తిరిగింది. ముఖమ్మీద కణతల్దగ్గరగా చీరుకుపోయిందనుకుంటాను" అన్నాడు నౌకరు.

వీ వెంటనే పట్టణంవదలి వెళ్లిపోయాడు. అంతటితో ఆ సంఘటన సమసిపోయింది.

వీ ఇపుడు రాజధానికి పశ్చిమంగా ఉంటున్నాడు. ఆఖరి ప్రయత్నంకూడా విఫలమయ్యేటప్పటికి అతనికి వివాహం అంటే వైముఖ్యం కల్గింది. మళ్లీ మూడేళ్ల పిమ్మటగాని అతనికి వేరే సంబంధం చూసుకోటంలో విజయం లభించలేదు. సమాజంలో పేరుపొందిన 'టాన్' కుటుంబీకుల యువతిని వివాహం చేసుకోబోతున్నాడు. అమ్మాయి బాగా చదువుకుంది. అందకత్తె అని పేరువుంది. అందరూ 'వీ'ని అభినందించారు. వివాహ ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. కాని పాపం వీ ఒక రోజునతలవనితలంపుగా ఓదుర్వార్త వినవలసివచ్చింది. అతని వధువు ఆత్మహత్య చేసుకుంది. కారణం— ఆమె తన హృదయాన్ని ఇదివరకే ఇంకొకళ్ళకు అర్పితం చేసింది.

రెండేళ్ళవరకు మళ్లీ వీ వివాహ ప్రసక్తి తేలేదు. అపుడే అతనికి 28 సంవత్సరాలు వచ్చాయి. 'ధనికసమాజంలో పిల్లనే పెళ్లి చేసుకోవాలి' అనే కోరికకు స్వస్తి చెప్పాడు. ఒకసారి ఓవూరు వెళ్లినపుడు అక్కడ దేవాలయంలో బసచేశాడు. అక్కడో రైతుకుమార్తెను చూచాడు. ఆమెని ప్రేమించాడు. అంతేకాదు ఆ అమ్మాయి కూడా వీని అమితంగా ప్రేమించింది. వివాహం చేసుకో

విధిలిఖితం

టానికి నిశ్చయించుకున్నారు. వీ నగలు, బట్టలు కొంటానికి రాజధానికి వెళ్లాడు. పాపం, అతను తిరిగి వచ్చేటప్పటికి ప్రియురాలు తీవ్రమైన వ్యాధికి గురయింది. స్వస్థత చేకూరేదాకా ఆగటానికి ఒప్పుకున్నాడు వీ. కాని వ్యాధి రోజురోజుకూ ఎక్కువవుతోంది. ఇట్లా సంవత్సరం గడిచింది. అప్పటికి జుట్టంతా రాలిపోయింది. అంధత్వం ప్రాప్తించింది. ఆ అమ్మాయి వీని వివాహం చేసుకోటానికి నిరాకరించింది. తన మీద ఆశ వదులుకోమని, తగిన కన్యను చూచి వివాహం చేసుకోమని చెప్పింది.

మళ్లీ స్థిరమైన సంబంధం కుదిరేటప్పటికి కొన్ని సంవత్సరాలు పట్టింది. నవవధువు యువతి, సౌందర్యవతి మాత్రమే కాదు. సాహిత్యం అంటే తగని ప్రేమ. సంగీతకళాభిమాని. వెంటనే వివాహం నిశ్చయం చేసుకున్నారు. వివాహం ఇంకా మూడురోజులుండగా—

ఆ అమ్మాయి పేపర్ వెయిట్ మీద నడుస్తూపాకుడు బట్టినరాయి మీద కాలేసింది. దాంతో జారి క్రిందపడి మరణించింది. పాపం! విధి కోరలు చాపుకుని 'వీ'ని వెంటాడుతున్నట్టుంది.

వీ పూర్తిగా "అంతా దైవాధీనం" అనే మతంలోకి దిగజారాడు. ఇంకా ఏమాత్రం వివాహప్రసక్తి పెట్టుకోకూడదనుకున్నాడు. 'షియాంగ్ చా'లో ఏదో ఉద్యోగం చేస్తున్నాడు. తన పనేదో తను అతి జాగ్రత్తగా నిర్వర్తించుకుపోతున్నాడు. 'మేజస్ట్రేటు వాంగ్ టాయ్' తన మేనకోడల్నిచ్చి వివాహం చేస్తానన్నాడు. అంతబాగా పని చేస్తున్నాడన్నమాట వీ.

ఈ విషయం "వీ"కు చాలా బాధగా తోచింది.

"మీ మేనకోడల్నిచ్చి నా కెందుకు పెళ్ళి చెయ్యదల్చుకొన్నారండి? వివాహం చేసుకునే వయస్సు మీరిపోయింది నాకు" అన్నాడు వీ.

తనకంత ఉత్సాహం లేకపోయినా మేజస్ట్రేటుగారి బలవంతం వలన వివాహానికి అంగీరించాడు. వివాహం అయ్యేవరకు అతను వధువును చూడలేదు. ఆమె అతనికి అన్నివిధాలతగిన భార్య. అందుకు సంతోషించాడు.

వీ భార్య తన శిరోజాల్ని ఎపుడూ చిత్రమైన విధంగా నుదురుకు కుడికణత భాగాన్ని కప్పేటట్టుగా అమర్చుకునేది. అందంగానే వుందికాని ఎందుకనో ఎప్పుడూ ఇట్లానే కడుతుంది అని ఆశ్చర్యం వేసింది వీకు. కాలం దొర్లుతోంది. "ఎపుడూ శిరోజాల్ని ఒకప్రక్కనే వుండేటట్లు అమర్చుకుంటావు ఎందుకని? కొత్తపద్ధతుల్లో అమర్చుకోకూడదా!" అని అడిగాడొక రోజున వీ

భార్య శిరోజాల్ని పైకెత్తి పట్టి "చూడండి" అని గాయంవల్ల కలిగిన ఒక మచ్చచూపెట్టింది.

"ఏమిటి, ఎట్లాతగిలిందిది?"

"నాకుమూడేళ్ళ ప్రాయమపుడు తగిలింది దెబ్బ. మానాన్న ఉద్యోగం చేస్తూమరణించారు. అదే సంవత్సరం మా అమ్మ, అన్నకూడా చనిపోయారు. నన్ను నాకు పాలిస్తే దాది పెంచింది. మాకు, మా నాన్న ఉద్యోగం చేసినచోట సంగ్ చంగ్ దక్షిణద్వారంవద్ద ఇల్లుకట్టి వుంది. నా దాది కూరగాయలు కాయిస్తూ అక్కడే మార్కెట్లో అమ్ముతుండేది." ఒకరోజున ఎందుకో మరి నిష్కారణంగా నన్నో దొంగ చంపటానికి ప్రయత్నించాడు. మాకెవ్వరూ విరోధులేరు. వాడైతే నన్ను చంపలేకపోయాడు గాని వాడి కత్తిదెబ్బ శాశ్వతమైన ఒక మచ్చను ప్రసాదించింది నా నుదుటిమీద. అదే దాన్ని కప్పి పుచ్చటానికి కారణం.

"నీదాది పూర్తిగా అంధురాలు కదూ?"

"అవును, మీకెట్లా తెలుసు!"

"నేనే ఆ దొంగను. చాలా చిత్రంగా వుంది. అంతా విధికనుగుణంగా జరిగింది."

సరిగ్గా పధ్నాలుగేళ్ళ క్రితం తను దేవాలయంవద్ద వృద్ధుడ్ని కలుసుకున్నప్పటినుంచీ జరిగిన చరిత్రంతా చెప్పాడామెకి. ఆరేడేళ్ళపుడు ఆమెని తన మేనమామ సంగ్ చెంగ్‌లో చూచి వీ ఆమె నిప్పుడు చూచినచోటికి, తన కుటుంబంతో నివసించటానికి తీసుకొచ్చాడని చెప్పింది వీ భార్య. అపుడు తెల్సుకున్నారు వాళ్ళ వివాహం ఎపుడో దేవతాలోకంలోనే నిశ్చయమయిందని.

కొంత కాలానికి వారికి "కున్" అనే పుత్రుడు జన్మించాడు. వాడు పెరిగి పెద్దవాడై కాలవశాత్తు 'పైయున్' పట్టణానికి మేజస్ట్రేటు అయ్యాడు. వీ భార్య కుమారుడి కారణంగా సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని అందుకుంది.

(లిన్యుటాంగ్ ఇంగ్లీషులోకి అనువదించిన ఒక చైనీస్ కథకు అనువాదం)